సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+8 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 194

బుధవారం 4-10-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




లక్షల్లో డిజైన్లు.. వేలల్లో వెరైటీలు..
అద్భుతమైన ప్రారంభోత్సవ ఆఫర్లు
THE ONE STOP SHOP
1+1 OFFERS COMBO OFFERS
ఇంకా మరెన్నో
CMR SHOPPING MALL
The joy of life
బస్ స్టేషన్ ఎదురుగా, ఉప్పల్
శారీస్
1 బండారులంక శారీస్ ₹69
1 సూరత్ శారీస్ ₹99 ONLY
2 సూరత్ ప్రింట్ శారీస్ ₹350
2 ఫ్యాన్సీ శారీస్ ₹389
2 ఆరెంజ్ షిఫాన్ శారీస్ ₹400
2 సూరత్ ప్రింట్ శారీస్ ₹444
2 కేరళ కాటన్ శారీస్ ₹499
2 సూరత్ ఫ్యాన్సీ శారీస్ ₹500
3 మార్బుల్ ప్రింట్ శారీస్ ₹555
2 రెయిన్‌బో శారీస్ ₹600
2 హ్యాండ్లూమ్ కాటన్ శారీస్ ₹666
3 సూరత్ కాంబో శారీస్ ₹749
2 కాటన్ శారీస్ ₹777
2 ఫ్యాన్సీ బూటా శారీస్ ₹799
2 బనారస్ బాతిక్ ₹800
2 మల్ మల్ కాటన్ ప్రింట్ శారీస్ ₹888
2 సాఫ్ట్ సిల్క్ శారీస్ ₹888
2 కుంభకోణం శారీస్ ₹999
2 కుప్పడం శారీస్ ₹1199
2 పాటూర్ శారీస్ ₹1299
2 ఉప్పాడ శారీస్ ₹2999
2 మాంగళ్య పట్టు శారీస్ ₹2999
2 చంద్రిక పట్టు శారీస్ ₹4000
2 మహాదేవ పట్టు శారీస్ ₹5000
కిడ్స్‌వేర్
2 హౌసరీ కాప్రిస్ ₹199
2 కాటన్ ఫ్రాక్స్ ₹399
2 బాయ్స్ లోయర్స్ ₹399
2 బాయ్స్ కాటన్ ప్యాంట్స్ ₹399
2 బాయ్స్ టీ-షర్ట్స్ ₹449
2 బాయ్స్ షర్ట్స్ ₹449
2 బాబా సూట్స్ ₹499
2 హౌసరీ ఫ్రాక్స్ ₹499
2 గర్ల్స్ స్కర్ట్స్ ₹599
మెన్స్‌వేర్
మెన్స్ టీ-షర్ట్స్ ONLY ₹99
2 ఫార్మల్ షర్ట్స్ ₹499
2 ఫార్మల్ ట్రౌజర్స్ ₹499
3 మెన్స్ టీ-షర్ట్స్ ₹499
2 క్యాజువల్ షర్ట్స్ ₹899
3 ఫార్మల్ షర్ట్స్ ₹899
3 వైట్ ఫార్మల్ షర్ట్స్ ₹949
2 క్యాజువల్ డెనిమ్స్ ₹999
5 క్యాజువల్ షర్ట్స్ ₹999
3 కాటన్ ట్రౌజర్స్ ₹1199
మెన్స్ డ్రెస్ మెటీరియల్
1+1 ₹499
1+1 ₹999
ఉమెన్స్‌వేర్
4 దుపట్టాస్ ₹99
2 లేడీస్ కుర్తాస్ ₹199
2 లేడీస్ లెగ్గింగ్స్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹333
1 కాటన్ డ్రెస్ మెటీరియల్ ₹333
2 లేడీస్ కుర్తాస్ ₹349
2 లేడీస్ షార్ట్స్ ₹349
3 లేడీస్ ప్లాజో ₹399
2 లేడీస్ కుల్లోట్స్ ₹399
1 చుడీదార్ రెడీమేడ్ ₹444
2 లేడీస్ టీ-షర్ట్స్ ₹499
2 లేడీస్ కుర్తాస్ ₹555
2 కాటన్ వర్క్ డ్రెస్‌మెటీరియల్స్ ₹555
2 పలాజో సెట్ ₹649
2 స్ట్రయిట్ కట్ చుడీదార్స్ ₹666
2 కాటన్ ప్రింట్ వర్క్ డ్రెస్‌మెటీరియల్స్ ₹799
2 సింథటిక్ డ్రెస్ మెటీరియల్ ₹859
2 పటియాల చుడీదార్స్ ₹888
3 డ్రెస్‌మెటీరియల్స్ కాంబో ప్యాక్ ₹999
2 నెట్ గాగ్రా ₹1399
2 ప్రింట్ గాగ్రా ₹1599
జి మిల్స్ బెడ్ షీట్స్
1+1 ₹299
(6x6) 1+1 ₹666
జైపూర్ బెడ్‌షీట్స్
1+1 ₹549
పిల్లోస్ 1+1 ₹199
• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్ • కాస్మెటిక్స్
FOLLOW US ON /cmrshoppingmallindia /cmrshoppingmall
• విశాఖపట్నం • గాజువాక • గోపాలపట్నం • గుంటూరు • రాజమహేంద్రవరం • విజయనగరం • శ్రీకాకుళం • తిరుపతి • కాకినాడ • ఏలూరు • అనకాపల్లి • భీమవరం • అమలాపురం • నరసన్నపేట • నర్సీపట్నం • ఒంగోలు • విజయవాడ • కొత్తగూడెం • ఖమ్మం • సూర్యాపేట • మిర్యాలగూడ

క్లుప్తంగా...

కరెంట్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్: గుండ్లపోచంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత కారణంగా బుధవారం పలు కాలనీల్లో కరెంటు సరఫరా ఉండదని ఏఈ వెంకట్‌గౌడ్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని ప్రేస్టేజి పార్కు, మైపి విల్లాస్, మల్లన్న కాలనీ, కేవీరెడ్డినగర్, అంతం విల్లాస్‌లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

345 మంది రైతులకు రుణమాఫీ


మాట్లాడుతున్న రందీప్‌రెడ్డి

మేడ్చల్: ప్రభుత్వం రుణమాఫీ చేసిన పథకంలో మేడ్చల్ ప్రాథమిక సహకార సంఘం(సొసైటీ) పరిధిలో 345మంది రైతులకు రుణమాఫీ అయ్యిందని సొసైటీ చైర్మన్ రందీప్‌రెడ్డి తెలిపారు. సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. సమావేశంలో దీర్ఘకాలిక రుణాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో వైస్ చైర్మన్ నరహరి, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, అప్పల కృష్ణ, శ్రీరాములు, శ్రీనివాస్, వెంకట్‌రాంరెడ్డి, సత్యనారయణ, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి


సమాన హక్కుల కోసం నినాదాలు చేస్తున్న ఐద్వా కార్యకర్తలు

పోచారం: సమాన హక్కుల సాధనకు ఈ నెల 5న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి వినోద పిలుపునిచ్చారు. మంగళవారం అన్నోజిగూడలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో జెండాలతో అంబేడ్కర్ విగ్రహం వద్ద సమాన హక్కుల కోసం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్నా మహిళలపై లైంగికదాడి ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు వేతనాల్లో వివక్ష ఉండకూడదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు సబిత, మండల అధ్యక్షురాలు నాగమణి, కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ఉపాధ్యక్షుడిపై అవిశ్వాసం రద్దు


అవిశ్వాస సమావేశంలో ఆర్డీఓ శ్యాంప్రకాష్, ఎంపీడీఓ వత్సలాదేవి

కీసర: కీసర మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జలాల్‌పురం సత్తిరెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని ఆరుగురు ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన అవిశ్వాస సమావేశానికి నిర్ణీత సమయం మధ్యాహ్నం 12 గంటలలోపు ఒక్క ఎంపీటీసీ కూడా హాజరుకాలేదు. దీంతో ఉపాధ్యక్షుడిపై ఇచ్చిన అవిశ్వాసాన్ని రద్దు చేస్తున్నట్లు ఆర్డీఓ శ్యాంప్రకాష్, ఎంపీడీఓ కే.ఎల్.వత్సలాదేవి తెలిపారు.

పెట్రో కెమికల్ ఇంజనీరింగ్‌పై ఉచిత శిక్షణ

ఘట్‌కేసర్: చెర్లపల్లిలోని హైదరాబాద్ సెంట్రల్ ఆఫ్ పెట్రో కెమికల్ ఇంజనీరింగ్, టెక్నాలజీ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్లాస్టిక్ ప్రాసెసింగ్ రంగంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీసీ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఎనిమిదో తరగతి, ఆపై ఉత్తీర్ణులైన 18–35 వయస్సు గల నిరుద్యోగులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తారన్నారు. శిక్షణ అనంతరం ప్రైవేటు రంగంలో ఉద్యోగం కల్పిస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు అర్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు, నాలుగు ఫొటోలతో ఈ నెల 5న ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు హాజరుకావాలన్నారు. వివరాలకు ఫోన్: 62817 39511.

ఉప్పల్‌కు 100 పడకల ఆస్పత్రి మంజూరు

ఉప్పల్: ఉప్పల్‌కు 100 పడకల ఆస్పత్రి మంజూరైందని ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి జీవో మంగళవారం విడుదలైంది. కొన్ని సంవత్సరాలు ఇక్కడి ప్రజలు, నాయకులు ఎదురు చూస్తున్న 100 పడకల ఆస్పత్రికి జీవోతో దారి సులభతరమైంది. దాదాపు రూ.37.50 కోట్లతో ఈ ఆస్పత్రిని నిర్మించనున్నట్లు జీవోలో పేర్కొన్నారు.

నేటి నుంచి బతుకమ్మ చీరల పంపిణీ


ఘట్‌కేసర్‌లో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

- 18 ఏళ్ల పైబడి అర్హత కలిగిన మహిళలందరికీ చీరలు
- గోదాములకు చేరిన బతుకమ్మ చీరలు 3.45 లక్షలు
- మేడ్చల్ జిల్లాకు అవసరమైన చీరలు 4.40 లక్షలు

సాక్షి, మేడ్చల్ జిల్లా: రానున్న సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకుని 18 ఏళ్లు నిండిన అర్హత కలిగిన మహిళలందరికీ బతుకమ్మ చీరలను ఈ నెల 4 నుంచి పంపిణీ చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 4.40 లక్షల మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. రామంతాపూర్, గాజులరామారం, శామీర్‌పేటలోని గోదాములకు 3.45 లక్షల చీరలు ఇప్పటికే వచ్చి చేరాయి. అవసరమైన మిగతా బతుకమ్మ చీరలు నాలుగైదు రోజుల్లో వస్తాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లాలో పురపాలక సంఘాలు, మండలాలు, గ్రామాలు, జీహెచ్ఎంసీ పరిధిలోని మున్సిపల్ సర్కిళ్ల వారీగా బతుకమ్మ చీరల పంపిణీకి కసరత్తు చేస్తున్న అధికార యంత్రాంగం పంపిణీ కేంద్రాల వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణలోని సిరిసిల్ల తదితర ప్రాంతాల నుంచి బతుకమ్మ చీరలను తెప్పిస్తున్నారు. చీరల పంపిణీకి సంబంధించి నోడల్ అధికారులతో పాటు ప్రత్యేక అధికారులను యంత్రాంగం నియమించింది. చీరల పంపిణీ కేంద్రాల వద్ద షామియానాలు, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పిస్తున్నారు.

చీరల పంపిణీ ఇలా..

జిల్లాలో మేడ్చల్, ఘట్‌కేసర్, పోచారం, నాగారం, దమ్మాయిగూడ, తూముకుంట, గుండ్లపోచంపల్లి, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలతో పాటు జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేస్తారు. అలాగే, 61 గ్రామ పంచాయతీల పరిధిలో కూడా బతుకమ్మ చీరల పంపిణీకి అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.

జీహెచ్ఎంసీ పరిధిలో..

కుత్బుల్లాపూర్, గాజులరామారం, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, అల్వాల్, ఉప్పల్, కాప్రా, మూసాపేట మున్సిల్ సర్కిల్ పరిధిలో బతుకమ్మ చీరలను అర్హత కలిగిన మహిళలకు పంపిణీ చేస్తారు.

రాష్ట్రంలో అన్ని మతాలకు సమన్యాయం

ఘట్‌కేసర్: రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమన్యాయం చేస్తుందని, ఆయా మతాల పండగ రోజు కొత్త దుస్తులు అందజేసి కడుపునిండా భోజనం పెడుతున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మల్లారెడ్డి, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డితో కలిసి మహిళలకు బతుకమ్మ చీరెలు, గ్రామాల్లోని క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఎంపీడీఓ అరుణ, ఎంపీఓ నందకిశోర్, సర్పంచులు వెంకటేశ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, గీతశ్రీనివాస్, ఎంపీటీసీ రామారావుముదిరాజ్, వినోద, ఉప సర్పంచ్ ఐలయ్యయాదవ్, మాజీ సర్పంచులు రాములుగౌడ్, సత్యనారాయణరెడ్డి, సాయిలు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిలో మన రాష్ట్రానికి అగ్రస్థానం


ఘట్‌కేసర్‌లో శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, చైర్ పర్సన్ పావనీజంగయ్య, కమిషనర్ సాబేర్ అలీ

మంత్రి చామకూర మల్లారెడ్డి

ఘట్‌కేసర్: అభివృద్ధిలో దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో చైర్ పర్సన్ పావనీజంగయ్య ఆధ్వర్యంలో రూ.2.17 కోట్లతో సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు, హెచ్‌డీపీఈ పైపులైన్, విద్యుత్ మూడో కేబుల్ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. అలాగే మున్సిపాలిటీలో అర్హులైన 50 మంది పేద ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని నాశనం చేసిందని, ప్రజలకు కావాల్సిన విద్యుత్, నీరు అందజేయడంలో విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సాబేర్ అలీ, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు


దమ్మాయిగూడ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌ప్రర్సన్ ప్రణీత

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు కేటాయించినట్లు చైర్‌పర్సన్ వనుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ చెప్పారు. మంగళవారం ఆమె అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజీ, పైప్‌లైన్, మోటార్ల మరమ్మతులకు రూ.30 లక్షలు, శ్మశానవాటికల అభివృద్ధికి రూ.33 లక్షలు, బీటీప్యాచ్ పనులకు రూ.10 లక్షలు, పిల్లల పార్కు అభివృద్ధికి రూ.4 లక్షలు, బతుకమ్మ ఏర్పాట్ల కోసం రూ.7.44 లక్షలు కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానాలు చేసిందన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమిషనర్ రాజమల్లయ్య, డీఈఈ చిరంజీవులు, టీపీఓ శ్రీధర్ ప్రసాద్, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయపల్లి సుజాత, మంగల్‌పురి వెంకటేశ్, వరగంటి వెంకటేశ్, సంపన్‌బోల్ స్వప్న, సరిత, శ్రీలత, వెంకటరమణ, అనురాధ, రమేష్ గౌడ్, శ్రీహరి, కోఆప్షన్ సభ్యులు వహీదా బేగం, చెన్నారెడ్డి, రజిని, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మైసమ్మగూడలో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు


మైసమ్మగూడలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలో రూ.4 కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మంగళవారం మంత్రి మల్లారెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఒక నాడు కుగ్రామమైన మైసమ్మగూడ నేడు ఎడ్యుకేషనల్ హబ్‌గా మారిందన్నారు. యూనివర్సిటీ, ఇంజినీరింగ్ కళాశాలలతో పాటు వందల సంఖ్యలో హాస్టళ్లు నెలకొన్నాయని, దీంతో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు మంచి విద్య పొందడంతో పాటు గ్రామస్తులు ఉపాధి పొందుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఐటీ మంత్రి కేటీఆర్ విద్యా రంగాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరచడంతో నేడు పలు రాష్ట్రాల ప్రజలు హైదరాబాద్‌లో విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి దిశలో నిలుపుతామని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి పర్యటన అనంతరం స్థానిక కౌన్సిలర్ పెంటయ్యను గ్రామ మహిళలు పలు సమస్యలపై నిలదీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు పెంటయ్య, మల్లిఖార్జున్ ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేడు మంత్రుల పర్యటన

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలో బుధవారం మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డిలు పర్యటించనున్నారు. కండ్లకోయలోని సీఎంఆర్ మెడికల్ కళాశాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించిన అనంతరం విద్యార్థుల ఓరియెంటేషన్ డే కార్యక్రమంలో పాల్గొననున్నారు.

మౌలాలిలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ పర్యటన



మౌలాలి: మౌలాలిలో మిలాద్ ఉన్ నబీ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంగళవారం మౌలాలిలోని మసీదును సందర్శించారు. పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట మల్కాజిగిరి డీసీపీ జానకి దరావత్, ఏసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికి ఒకసారి స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి


జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభిస్తున్న కిమ్స్ వైద్యులు మౌనిక, స్నేహ

ఘట్‌కేసర్: ఏడాదికి ఒకసారి మహిళలందరూ తప్పకుండా స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని కిమ్స్ ఆస్పత్రి వైద్యురాలు మౌనిక, స్నేహ అన్నారు. అంకుషాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నగరంలోని కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో పింక్ టోబర్ మాసం సందర్భంగా మంగళవారం రొమ్ము కేన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 40 ఏళ్లు దాటిన మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహలు, నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇబ్రహీపట్నం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హేమామలిని, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కంపెనీ ఉద్యోగులుగా నటిస్తూ మోసాలు

సాక్షి, సిటీబ్యూరో: కొందరు తమ కంపెనీ ఉద్యోగులుగా నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని, నకిలీ ఉత్పత్తుల విక్రయం జరుపుతున్నారని లిఫ్టులు ఎస్కలేటర్ తయారీకి పేరొందిన జాన్సన్ లిఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి చైతన్య పోతినేని తెలిపారు. ఇటీవలే రాచకొండ పరిధిలో వెలుగులోకి వచ్చిన అలాంటి ఒక ఉదంతంపై ఉప్పల్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని, 60 ఏళ్ల కంపెనీగా తమ ఖాతాదారులు మోసపోకుండా చూడటం తమ బాధ్యత అన్నారు.

పే స్కేల్ అమలు చేయాలని వినతి


డీపీఓకు వినతిపత్రం ఇస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

మేడ్చల్‌రూరల్: పంచాయతీ రాజ్ శాఖ టెక్నికల్ విభాగంలో ఏళ్లుగా పనిచేస్తున్న ఈ–పంచాయతీ టెక్నికల్ ఆపరేటర్లకు పే స్కేల్ అమలు చేసి జూనియర్ అసిస్టెంట్ హోదా కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తికి మంగళవారం ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు. 13 ఏళ్లుగా జిల్లాస్థాయిలో ప్రాజెక్టు మేనేజర్లుగా, మండల, పంచాయతీ స్థాయిలో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమకు ప్రభుత్వం వెంటనే ప్రమోజన్లు కలిపించి, పే స్కేలు అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలను పరిష్కరించాలని వినతి ప్రతంలో కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గంలోని పలు మండలాల కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలి


రాఘవేంద్రనగర్‌లో పనులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మంజూరైనా పనులను ఎన్నికలలోపు పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం రాఘవేంద్రనగర్ కాలనీ శివనర్సింగ్ హోమ్ వెనుక వీధిలో రోడ్ల నిర్మాణానికి రెండు నెలల క్రితం రూ.20 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభించకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు ముత్యంరెడ్డి, అశ్వత్థామరెడ్డి, విఠల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

శామీర్‌పేట్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మేడ్చల్ జిల్లా ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా ఏ బ్లాక్ కార్యకర్తల సమావేశం తూంకుంటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మున్సిపాలిటీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడ్చల్‌లో అధిష్టానం కేటాయించిన అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయం చేస్తూ ప్రజలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధే తప్ప, బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ఆరు పథకాలతో రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. ఉద్దమర్రి నర్సింహారెడ్డి, వజ్రేష్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పలు బ్లాక్‌ల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నందికంటికి మద్దతుగా పలువురి రాజీనామా


మాట్లాడుతున్న నాయకులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నందికంటి శ్రీధర్‌కు భరోసా ఇవ్వకపోవడం, ఆయనకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో పార్టీకి చెందిన పలువురు నాయకులు రాజీనామా చేశారు. మల్కాజిగిరిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా కాపాడుకోవడమే కాకుండా నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపై నందికంటి శ్రీధర్ తీసుకొచ్చాడన్నారు. అధిష్టానం ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. బీసీ నేత అయిన నందికంటికి పార్టీ టికెట్టుపై భరోసా ఇవ్వకపోవడమే కాకుండా ఆయనను ఇబ్బంది పాలు చేసిన వారిని పార్టీలో చేర్చుకోవడం దారుణమన్నారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌కుమార్, వంశీ ముదిరాజ్, మీడియా కన్వీనర్ గుత్తి చందు, మైనార్టీ నాయకుడు అలీ, యూత్ అధ్యక్షుడు రెబ్బవాసుతో పాటు సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, రాములు, కిరణ్‌కుమార్, నరసింహగౌడ్, బాలక్రిష్ణ, వేణుగోపాల్, నవనీత, షహీన్‌సుల్తానా తదితరులు ఉన్నారు.

సాయిరాంనగర్ కాలనీలో ప్రతి సమస్యను పరిష్కరిస్తా


ఉప్పల్ సాయిరాంనగర్ కాలనీవాసుల సమస్యలు వింటున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: సాయిరాంనగర్ కాలనీలో తమ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ సాయిరాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను బండారి దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, హైటెన్షన్ లేన్ మార్చాలని, యువతకోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కమలాకర్‌రావు, సీతారామచారి, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు

జవహర్‌నగర్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్ అయిన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీ జయంతి రోజున జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీపీఐ కాలనీ, గిరిప్రసాద్‌నగర్, కేసీఆర్‌నగర్, బీజేఆర్‌నగర్, సాయిరాంనగర్‌లలో అక్రమంగా మద్యం నిల్వచేసి అమ్ముతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుడిగే అశోక్, బింగి భారతి, శ్రీనివాస్, జహంగీర్‌గౌడ్‌పై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.4.79 కోట్లతో అభివృద్ధి పనులు


పీర్జాదిగూడలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి


పీర్జాదిగూడ కార్పొరేషన్ పర్వతాపూర్‌లో రోడ్డును ప్రారంభిస్తూ..

- సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం
- మంత్రి మల్లారెడ్డి

మేడిపల్లి: అభివృద్ధి, సంక్షేమంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో మంగళవారం రూ.4.79 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో సొంత జాగా ఉన్న పేదలకు ఇంటి నిర్మాణాలకు గృహలక్ష్మి పథకం అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని సమీకృత వైకుంఠదామం, మినీ ట్యాంక్ బండ్ పీర్జాదిగూడ అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ పాలక మండలి కృషిని అభినందించారు. కార్యక్రమంలో కమిషనర్ ఇస్లావత్ నమ్యా, కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, అనంతరెడ్డి, మంజుల రవీందర్, సుభాష్ నాయక్, శశిరేఖా బుచ్చియాదవ్, బచ్చరాజు, బండి రమ్యా సతీష్‌గౌడ్, యుగేందర్‌రెడ్డి, కొడె పోచయ్య, నాయకులు, కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆడబిడ్డలకు పెద్దన్న సీఎం కేసీఆర్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ రోజు మహిళలు సంతోషంగా ఉండాలని చీరలను కానుకగా సీఎం కేసీఆర్ అందజేస్తున్నారని రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో 25మందికి కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరలను మేయర్ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పేదలకు భరోసా లభిస్తుందని, ఆడబిడ్డలకు ఒక మేనమామగా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.